సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+20 వెల: ₹ 4.00

సంపుటి: 6

సంచిక: 67

ANGALORE | CHENNAI | DELHI IMUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGO





మనోజ్‌దాస్‌కు పురస్కారం అందజేస్తున్న జస్టిస్ చంద్రకుమార్

## మనోజ్ దాస్‌కు ఎన్టీఆర్ జాతీయ సాహితీ పురస్కారం

హైదరాబాద్, న్యూస్‌లైన్: ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు ప్రముఖ ఒరియా రచయిత మనోజ్ దాస్‌ను ఎన్టీఆర్ జాతీయ సాహితీ పురస్కారంతో సత్కరించింది. రవీంద్రభారతి ప్రధాన వేదికపై మంగళవారం రాత్రి ఏర్పాటైన కార్యక్రమంలో మనోజ్‌దాస్‌కు ఈ పురస్కారాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అందజేశారు. పురస్కారం కింద లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువ బహూకరించారు. టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సి.నారాయణరెడ్డి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. సమాజంలో మార్పు కోరుకునే రచయితకు ఈ పురస్కారం లభించడం సంతోషంగా ఉందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. అత్యాచారాలు, అవినీతికి వ్యతిరేకంగా కవులు, రచయితలు, కళాకారులు ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఇంగ్లిషులో రచనలు చేసి అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న మనోజ్ దాస్‌కు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం లభించడంపై సి.నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి, సమాచార కమిషనర్ విజయబాబు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.